పొగిడారు, మెచ్చుకున్నారు. అయితే ఆ కీర్తి అంతా ఆయన ఒక్కరిదేనా?

'ఎంతోమంది దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. ఆస్తులు ధారపోశారు. ఇళ్లనీ, కుటుంబాలనీ, భార్యా పిల్లల్ని త్యజించి దేశం కోసం పోరాడారు. అందుకే వాళ్లు గొప్పవాళ్లు' ఇదేగా మీరు చెప్పిం దంతా?''

''మరొకసారి ఆలోచించండి. ఇదంగా వీళ్లొక్కళ్లే చేశారా? కుటుంబాన్ని అర్ధంతరంగా వదిలేసి దేశ మంటూ పరిగెత్తితే ఆ ఇళ్లను ఒక కొలిక్కి తెచ్చిన వారి భార్యల సంగతేంటి? ఆస్తుల్ని తగలేసి జైళ్లలో కూర్చున్న భర్తల్ని ఒక్కమాట కూడా అనకుండా రెక్కలు ముక్కలు చేసుకుని పిల్లల్ని పెంచి పెద్దచేసి ఒక దారి చూపించినవాళ్ల కష్టం గురించి ఒక్కరూ మాట్లా డారా? త్యాగాలు చేసినవాళ్లు అంతా మగవాళ్లేనా? జైలుకెళ్లి వస్తే ఇక గొప్పవాళ్లయినట్టేనా? చదువులు, ఉద్యోగాలు, ఆస్తులు లేకుండా కుటుంబాన్ని తీర్చి దిద్దడం జైలు కెళ్లడం కంటే ఏం తక్కువో మీరే చెప్పండి.

సన్మానాలు అంటూ చేస్తే న్యాయంగా వాళ్లకే చేయాలి. మగవాళ్లు దేశం కోసం చేశారు కాబట్టి వాళ్లు

భార్య అడ్డుపడి వుంటే ఆయన ఈ రోజు ఎక్కడ వుండేవారు?

భుజంమీద మోపిన అంత బరువుని చిరునవ్వుతో స్వీకరించి భర్తల్ని, కొడుకుల్ని దేశానికి అంకితం చేసిన మాతృమూర్తుల గురించి, వారి ఔన్నత్యం గురించి చెప్పినవాళ్లు ఒక్కరన్నా వున్నారా? పునాదుల్ని వదిలేసి భవనం గొప్పతనం గురించి పొగుడుతారేం? ఇన్నాళ్లూ మీరు ఆడవాళ్లకు చేస్తూ వచ్చిన మోసం చాలు. ఇక నన్నా మీ చరిత్ర మార్చి రాయండి. దేశానికి భర్తల్ని, కొడుకుల్ని అంకితం చేసి తెర వెనుక మౌన మూర్తుల్లా నిలిచిపోయిన మహిళలకే అందులో స్థానం కల్పించండి. వారు చేసిన త్యాగాల్ని గుర్తించి వాళ్లు పడింది కూడా తక్కువ కష్టం కాదని చాటండి. ఈ గొప్పవాళ్ల వెనుక వున్న అజ్ఞాత మూర్తుల్ని వదిలేస్తే ఆకాశంలో సగ భాగం మిమ్మల్ని ఎప్పటికీ క్షమించదు'' విసురుగా వేదిక దిగి బయటకు వెళ్లిపోయిందామె.

అంతవరకు స్తంభించిపోయిన సభలో అప్పుడు కొద్దిగా చలనం వచ్చింది. నేను వెంటనే రమణయ్య మాష్టారు వంక చూశాను తీవ్రంగా. ఆయన మొహం రక్తం లేనట్టుగా తెల్లగా పాలిపోయింది.




గొప్పవాళ్లా? వాళ్ల భార్యలు తమ ఇంటి కోసం కష్ట పడితే అది కష్టం అవదా?

'తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీ లెవ్వరు?' అంటాడు శ్రీశ్రీ. మాష్టారు తాజ్‌మహల్ అంత వున్నతులని పొగుడుతున్నారు మీరు. కానీ ఆయన ఆ ఎత్తుకు ఎదగడానికి రాళ్లెత్తిన కూలీల్లాంటి ఆయన కుటుంబం గురించి ఒక్కరూ చెప్పరే. ఆయన భార్యగాని, పిల్లలు గాని అప్పట్లో ఆస్తి దేశానికి ఇవ్వ డానికి వీల్లేదంటే ఆయనేం చేసి వుండేవారు? 'కుటుం బం బరువు నేను మోయలేను. దేశం సంగతి మాని ముందు మీ ఇంటి సంగతి చూసుకోండి' అని ఆయన

''ఆ అమ్మాయి రమణయ్య మాష్టారి అమ్మాయి. హైద్రాబాద్‌లో ఏదో ఉద్యోగం చేస్తోంది'' నా చెవిలో మెల్లగా గొణిగాడు రవిగాడు.

నా కళ్లముందు ఏవో తెరలు తొలిగిపోతున్నట్లని పించింది. మాష్టారి నిర్లిప్తతకు కారణం ఇంట్లో కూడా ఇలాంటి గొడవ జరగడమేమో- హఠాత్తుగా స్ఫురించింది నాకు.

''మాష్టారూ 'ఇగో'ని తృప్తి పరుచుకోవడానికే సన్మానానికి ఒప్పుకునుండొచ్చు'' అప్పుడు బైట పెట్టాడు రవిగాడు. మాష్టారు ఇల్లు పట్టించుకోకుండా దేశం దేశం అంటూ తిరిగి తమ జీవితాల్ని నాశనం చేశా రని ఆయన పిల్లలకు కోపం. భర్తను పల్లెత్తు మాట అనకుండా అహోరాత్రాలు కష్టపడి తమను ఆ స్థాయిలో నిలబెట్టగలిగిన తల్లంటే గౌరవం. చిన్నప్పుడు భయంతో నోరు మెదపకపోయినా తర్వాత్తరవాత ఆయనపై పరో క్షంగా దాడి మొదలుపెట్టారు. దానికి ఇది పరాకాష్ట. పిల్లల విమర్శలతో ఆయన 'ఇగో' దెబ్బతిని తనను తాను నమ్మించుకోవడానికే ఈ సన్మానానికి ఒప్పుకునుం డొచ్చు'' అన్నాడు తిరిగి.

మాష్టారిమీద జాలితో నా మనసు నిండిపోయింది. కానీ అది ఒక్క క్షణమే. మరుక్షణం ఆ అమ్మాయి అన్న దానిలో నిజాన్ని గమనిస్తూ మౌనంగా వుండిపోయాను. ●

## గీత్‌మాల క్యాసెట్ గెలుపొందిన కాలమ్ దాటని కథ

రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో విజయ వాడ నుండి గుంటూరు ''నాన్ స్టాప్ బస్'' బయలు దేరింది. ఈ నాన్ స్టాప్ బస్సులో కండక్టర్లుండరు.

బస్సు స్లోగా పోతోంది. ఊరుదాటి-బ్యారేజిదాటి, తాడేపల్లి సిమెంటు ఫ్యాక్టరీదాటి, మంగళగిరి ఓవరు బ్రిడ్జిదాటి చివరకు మంగళగిరి కూడా దాటి బస్సు చాలా స్లోగా పోతోంది.

వెనకాలొస్తున్న బస్సులు-లారీలు-కార్లు మన బస్సుని దాటి పోతున్నాయ్.

### నాన్‌స్టాప్ బస్

ఉన్నట్టుంది ఓ గొంతు పెద్దగా - ''ఏమండోయ్ డ్రైవర్‌గారు. ఏమిటి బస్సింత స్లోగా పోనిస్తున్నారు కాస్త స్పీడ్ పెంచండి స్వామీ''

ఇంకో గొంతు అందుకొంది- ''బయలుదేరి ముప్పావు గంటయ్యింది. ఈపాటికి గుంటూరు చేరు కోవాల్సింది''

మరో గొంతు - ''వెనకాల వస్తున్న బస్సులు మనల్ని దాటి పోతున్నాయ్'' ''ఇది నాన్ స్టాప్ బస్సా - ప్యాసింజరు బస్సా! పోనియ్యవయ్యా కాస్త స్పీడ్‌గా''

ఇలా ప్యాసింజర్లు ఇంత గొడవ చేస్తున్నా డ్రైవరు ఇదేమీ పట్టించుకొన్నట్లు లేదు. బస్సు స్లోగానే పోతోంది. యూనివర్సిటీ దాటింది!

ప్రయాణీకుల్లో సహనం చచ్చిపోయినట్లుంది. ఇంతలో ఓ గొంతు - ''పాపం డ్రైవర్ ముసలోడు రిటైర్‌మెంటు దగ్గర కొచ్చినట్లుంది. కళ్ళజోడున్నా చూపందడం లేనట్లుంది. కాస్త ఓపిక పడితే -ఓ పావు గంటలో గుంటూరు వచ్చేస్తుంది'' డ్రైవర్ని సపోర్టు చేసిందా గొంతు.

''చాల్లేవయ్యా నీ సపోర్టు-మహా చెప్పొచ్చావు. ఇది నాన్ స్టాప్ బస్! తెలిసిందా! ప్యాసింజరు బస్సు కాదు. ఈ బస్సు టిక్కెట్టు రేటెక్కువ. ఈపాటికి గుంటూరు చేరాల్సింది-ఇలానే పోతే ఇంకో అరగంట అయినా పట్టేట్టుంది'' అంటూ అందరూ అరవడం మొదలెట్టారు.

ఇదంతా వింటున్న డ్రైవర్ - తాపీగా - ''బాబూ- యిది ప్యాసింజరు బస్సు కాదన్న సంగతి నాకు మాత్రం తెలియదా! ఇది నాన్ స్టాప్ బస్సే. అంటే ప్రతి స్టాప్‌లో ఆగదని. అంతేకాని యిది ''ఎక్స్‌ప్రెస్'' బస్సు మాత్రం కాదన్న సంగతి మర్చిపోకండి! చూడండి బాబూ నిదానమే ప్రధానమన్నారు. 'గో స్లో- రీచ్ సేఫ్' అన్నారు. మీ క్షేమం గురించే నిదానంగా నడుపు తుంట'' సమాధానం చెప్పాడు డ్రైవరు.

అంతే! ప్యాసింజర్లు ఒకరి మొఖం మరొ కరు చూసుకోసాగారు. అంతా నిశ్శబ్దం. ఇంతలో-పొగాకు కంపెనీలు దాటి గుంటూరు-తెనాలి రైలు గేటు దగ్గరకొచ్చి ఆగింది బస్సు. -అమూల్యశ్రీ